www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | శుక్రవారం, జులై 4, 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 262 | పేజీలు: 08 | వెల: 5/-

## పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందంజ

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**రంగారెడ్డి,జులై 3 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర





ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చ లేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడు తున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారం భించారు. 'పెట్టుబడులను అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడి దారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

**ఎమ్మెల్సీ కవితకు మహేశ్ గౌడ్ చురకలు**


**హైదరాబాద్,జులై 3(వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్సీ కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేత గానా? జాగృతి నాయకురాలి గానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని



మిగతా 2లో..

## అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

- మంత్రి పదవులు రానందుకు చింతవద్దని హితవు



**హైదరాబాద్,జూలై3(వార్త వేదిక సూర్య):** రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కని అసంతృప్త ఎమ్మెల్యేలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. గురువారం రాత్రి తాజ్ కృష్ణా హోటల్‌లో ఖర్గేను ఎమ్మెల్యేలు ప్రేమసాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలు నాయక్ తదితరులు విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా తాము మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నామని పార్టీ అధినేత ఖర్గేకు వివరించారు. ఈ సందర్భంగా వారితో కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది. ఆ క్రమంలో తొలుత ప్రేమ సాగర్ రావు.. ఖర్గేతో సమావేశమయ్యారు. కేబినెట్‌లో ఆయనకు చోటు కల్పించ లేమంటూ ప్రేమ సాగర్ రావుకు ఖర్గే స్పష్టం చేశారు. అయితే చీఫ్ వీప్ హోదా కల్పిస్తామని

మిగతా 2లో..

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు



**హైదరాబాద్,జులై 3(వార్త వేదిక సూర్య):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భార తీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును

మిగతా 2లో..

## యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్ధతే కారణం

- నిల్వ, సరఫరా ప్రణాళికలో వైఫల్యం
- వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం దారుణం
- మండిపడ్డ బిజెపి ఎంపి డికె అరుణ



**హైదరాబాద్,జులై 3(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతలే కారణమని బిజెపి ఎంపి డికె అరుణ మండిపడ్డారు. కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం,

మిగతా 2లో..

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు... పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్యపోయిన పార్లమెంట్ సభ్యులు



**న్యూఢిల్లీ,జులై 3(వార్త వేదిక సూర్య):** భారత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి

మిగతా 2లో..




## సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

- ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్

**ముంబై,జులై 3(వార్త వేదిక సూర్య):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను

మిగతా 2లో..

## గ్రూప్-1లో అవకతవకలపై పిటిషన్లు

- ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ
- వాదనలు విని విచారణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు




**హైదరాబాద్,జులై 3(వార్త వేదిక సూర్య):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు.

మిగతా 2లో..

## గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య):** గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం సుక్య తండాలో,బబ్లు నాయక్ తండాలో ,ధర్మారం , ములకలపల్లి గ్రామాల్లో అంగన్వాడి భవనాలకు . బిలియా నాయక్ తండాలో ఎస్టి కమ్యూనిటీ భవనం, మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, వాటర్ ఫిల్టర్ను ప్రారంభించారు. దత్తాయపల్లిలో గౌడ కమ్యూనిటీ భవనం, గుజ్జవానికుంట తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను సందర్శించారు. ధర్మారం నుండి బిలియా నాయక్ తండకు వేస్తున్న బీటీ రోడ్డును పరిశీలించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు . అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీలను విడుదలగా అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఆలేరు నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు, వాసాలమర్రి గ్రామంలో అదనంగా 130



ఇండ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటిగా పూర్తి చేసుకున్న బాల మల్లయ్య గృహప్రవేశానికి మంత్రి తో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో మొదటిగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని గృహప్రవేశం చేసే వారికి యాటతోపాటు కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలను అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మొదటగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారి

మిగతా 2లో..





## భయందోళనలు తొలగించడానికే కార్డెన్ సెర్చ్

- సంఘ విద్రోహశక్తులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- భువనగిరి డీసీపీ అక్షాంష్ యాదవ్ పిలుపు
- చౌటుప్పల్ మండలం తంగడపల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్
- సరైన పత్రాలు లేని 60 బైకులు, ఒక ఆటో, కారు, ట్రాక్టర్ స్వాధీనం

**చౌటుప్పల్,జూలై 03(వార్త వేదిక సూర్య):** ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించి ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డెన్ సర్చ్) నిర్వహిస్తున్నామని భువనగిరి డీసీపీ అక్షాష్ యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో గురువారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్‌పేరుతో



మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



**ఘనంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**దేవరకొండ, జూలై 3(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం రోజు కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి ఎమ్మెల్యే గారి పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసినారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్-1లో అవకతవకలపై పిటిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ చీఫ్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఈ ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రేమ సాగర్ రావు అలిగి వెళ్లిపోయారు. దీంతో ఆయనను బుజ్జగించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు. మరోవైపు రెడ్ల సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం ఉండక పోవచ్చని పలువురు ఎమ్మెల్యేలకు ఖర్గే స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. దీంతో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్ రావులు అసంతృప్తిగా బయటకి వెళ్లిపోయారు. అలాగే మంత్రివర్గంలో సీనియర్లకు అవకాశం కల్పించాలని ఖర్గేను సుదర్శన్ రెడ్డి కోరారు. దీంతో ఆయనకు సైతం ఖర్గే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఇంకోవైపు బంజారాలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించమని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. కష్టపడితే అవకాశాలు ఉంటాయని బాలు నాయక్‌తో ఖర్గే తెలిపారు. ఇక తనకు ముందస్తు కార్యక్రమం కారణంగా.. ఈ సమావేశానికి రాలేక పోతున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ సీనియర్లకు తెలిపారు. అయితే తనకు ఫోన్ కాల్ రాలేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు.ఇక ఖార్గేతో భేటీ అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఖర్గే తమకు సమయం ఇచ్చి.. మాట్లాడారన్నారు. ఒక్కొక్కరిని విడివిడిగా మాట్లాడారని చెప్పారు. తాము చెప్పిన మాటలు ఖర్గే శ్రద్ధగా విన్నారని తెలిపారు. ఉమ్మడి 10 జిల్లాకు ఒక మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. ఇచ్చిన జిల్లాకే మంత్రులు ఇస్తే బాగోదని తాము సూచన చేశామన్నారు. రాష్ట్ర జనాభాలో 45 శాతం జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశామన్నారు. సగం స్టేట్‌కి ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని పరిస్థితిని ఖార్గేకు వివరించామన్నారు.

# పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై తీవ్రంగా పరిగణిస్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# ఫార్ములా కేసులో ఎసిబి విచారణ

**- హాజరైన అరవింద్ కుమార్**

**హైదరాబాద్,జూలై3(వార్త వేదిక సూర్య):** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గురువారం ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు . ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఇప్పటికే రెండుసార్లు ఏసీబీ అధికారులు విచారించారు. జూన్ 16న కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఈవో కంపెనీకి దాదాపు రూ.45 కోట్లు 71 లక్షల నగదును బదిలీ చేశారు. వాటికి సంబంధించే మూడోసారి అరవింద్ కుమార్‌ను విచారణకు పిలిచి ఏసీబీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రధానంగా క ఏబినేట్ అనుమతి లేకుండా నిధుల బదలాయింపుపై ప్రశ్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. రేస్ నుంచి ఫార్ములా-ఈ ఆపరేషన్స్ తప్పుకొన్న అనంతరమూ నిధులు ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందనే కోణంలో ఆరా తీసింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకపోవడం.. మంత్రివర్గం ఆమోదం పొందకపోవడం.. తదుపరి మూడేళ్లపాటు రేస్‌ల నిర్వహణకు రూ.600 కోట్ల మేర చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడాన్ని అంతర్గత విచారణలో ప్రభుత్వం తప్పుపట్టింది. ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకుండానే రూ.54.88 కోట్ల మేర చెల్లించడాన్ని తీవ్ర నేరంగా పరిగణించింది. దీనిపై ప్రస్తుతం ఏసీబీ దర్యాప్తు చేస్తోంది.

# భయందోళనలు తొలగించడానికే కార్డెన్ సెర్చ్

(మొదటి పేజీ తరువాయి)

కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిలో సోదాలు నిర్వహించారు. ప్రతి ఇంటిలో ద్విచక్ర వాహనాల పత్రాలను పరిశీలించారు. గ్రామంలో వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, ఆటో, ట్రాక్టర్, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... సంఘ విద్రోహ శక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. స్థానికంగా ఎవరి కదలికలపై అనుమానం కలిగినా వెంటనే తమకు సమాచారం ఇస్తే సమాజానికి మేలు చేసిన వారవుతారని తెలిపారు. అంతే కాకుండా యూనిఫాంలో లేని పోలీసుల్లాగ ప్రజలందరూ చురుకుగా పనిచేయాలని సూచించారు. తమ తమ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం కోసం ప్రజలంతా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ఈ గార్డెన్స్ సెర్చ్‌లో రౌడీషీటర్లకు మరియు పాత నేరస్తులకు డిసిపి కౌన్సిలింగ్ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో భువనగిరి అడిషనల్ డీసీపీ సిహెచ్. లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐలు మన్మథ కుమార్, రాములు, ఎస్ఐలు యాదగిరి, యుగేందర్, జగన్, మల్లయ్య మరియు 80 మంది పోలీస్ సిబ్బంది ఈ కాటన్ సెర్చ్‌లో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ విప్

(మొదటి పేజీ తరువాయి)

గృహప్రవేశానికి వెళ్లి యాటను, పట్టు వస్త్రాలను దంపతులకు అందజేస్తానని అన్నారు. ఇతరులు గృహప్రవేశానికి పిలిస్తే దంపతులకు పట్టు వస్త్రాలను సొంతంగా అందజేస్తానని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు



తెలిపారు. 10 ఏళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇండ్లు, ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. విద్యా, వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. పేదలు చదువుకోవడానికి



రెసిడెన్షియల్, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యార్థులకు హాస్టల్లో సన్నబియ్యంతో పాటు మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పంచినా ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఐదేళ్లలో గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఇండ్లను అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఒక వైపు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి తో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నామని అన్నారు .10 ఏళ్ల పేదోడి కల నెరవేరిందని అన్నారు. రోజు గ్రామము, మండలాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం చూపుతున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశీర్వదించాలని అన్నారు. ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పనులు చేసుకుంటూ పోతుంటే ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.

మరో నెల రోజుల్లో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు? అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందేంత వరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య ,దొనికేన వెంకటేష్ యాదవ్, రామగోని వెంకటేష్ గౌడ్, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, ఎలగల వెంకటేశ్వర్లు, గడ్డమీది నిఖిల్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,ఎరుకల వెంకటేష్ గౌడ్, భూక్య సంతోష్ నాయక్, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతే కారణం

(మొదటి పేజీ తరువాయి)

అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో చెప్పాలని అన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహాలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫల మైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు. రైతుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బస్తాకు రూ.2,236, డీఏపీ బస్తాకు రూ.2,422 సబ్సిడీ ఇస్తోంది. ఒక్క ఎకరా రైతుకు ఒక పంటకు రూ.9,31 6 విలువైన ఎరువుల సబ్సిడీ లభిస్తోందన్నారు. ఏడాదికి రెండు పంటలు పండిస్తే రూ.18,632. దీనికి తోడు పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 కలిపి మొత్తంగా రూ.24,632 మద్దతు కేంద్రం అందిస్తోందని వెల్లడించారు. ఇంతటి మద్దతు అందిస్తున్న కేంద్రంపై తప్పుగా ఆరోపణలు చేయ డం, రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు ఎరువుల కొరత అనేదే లేదు. రాష్ట్ర ప్రభుత్వం సప్లై చైన్‌లో వైఫ ల్యం, అవినీతి, చొరవలేని పాలన కారణంగా రైతులకి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మరోవైపు రూ.268కే ఇవ్వాల్సిన యూరి యాను అధిక ధరకు, రూ.1311కే ఇవ్వాల్సిన డీఏపీను అదనంగా ధర వసూలు చేస్తూ విక్రయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోచుకుంటోందన్నారు. స్థానిక ఎన్నికలు జరపలేకపోయిన కారణంగా ఆర్థిక సంఘం నిధులు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇచ్చిన ఎరువులను కూడా సమర్థంగా పంపిణీ చేయలేక రైతులను ఇబ్బందుల్లో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా గత 10 ఏళ్లలో రూ.12.5 లక్షల కోట్ల ఫెర్టిలైజర్ సబ్సిడీ ఖర్చు చేసిందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణలో మూతబడ్డ రామగుండం ఫెర్టిలైజర్ ప్లాంట్‌ను రూ.6,338 కోట్లతో పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించిందన్నారు. ఇవన్నీ మోడీ ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎంపి డికె అరుణ అన్నారు.

# సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

(మొదటి పేజీ తరువాయి)

అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓఃఈఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఃఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఃఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో-ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఃఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శు



భాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయ పూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు. 'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి**

ఎల్ బి నగర్, జూలై 03(వార్త వేదిక సూర్య): చంపాపేట డివిజన్ పరిధిలోని చిలకలబస్తీకి చెందిన నిఖిత కీళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. బాధిత తండ్రి రాముకి ఎల్.ఓ.సీ. చెక్ ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం..

**- చిలుక మధుర ఉపేందర్ రెడ్డి**

ఎల్ బి నగర్, జూలై 03(వార్త వేదిక సూర్య): పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం పెంపొందించుకోవచ్చునని కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్ కె పురం డివిజన్ లోని అల్కాపురి కాలనీలో గల ఐరా గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో గురువారం వన మహొత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడానికి చెట్లను నాటాలని చిన్నారులకు పిలుపునిచ్చారు. చెట్లు నాటడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చన్నారు. మొక్కలు నాటడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం చిన్నారులతో



కలిసి మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఛైర్మెన్ సందీప్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ జార్జ్ పాల్, ప్రిన్సిపల్ పద్మజ, నవీన్, సంధ్య, పద్మశ్రీ, మానస, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో వంట మనిషి పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపల్ విజయ

పెద్దశంకరంపేట, జూలై 03(వార్త వేదిక సూర్య): పెద్దశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వంట మనిషి పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, అర్హులైన వారు ఈనెల 8వ తేదిలోపు పేటలోని కేజీబీవీలో ధరఖాస్తు 'చేసుకోవాలన్నారు





## పేట ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పెద్ద శంకరంపేట,(వార్త వేదిక సూర్య): పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు భోజనం నాణ్యత విద్య బోధన తదుపరి అంశాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో భోజనం చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని విద్యార్థుల న్యూ ఎన్రోల్మెంట్ అడిగి తెలుసుకున్నారు అదే విధంగా విద్యార్థులకు పాఠశాలకు 100% హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకీర్ ఆలి తదితరులు పాల్గొన్నారు.



## హైదర్‌గూడ నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా మండల పూజ మహొత్సవాలు

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్‌లోని హైదర్‌గూడ శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో గురువారం మండల పూజ మహొత్సవాలు వైభవంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్, ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 41 రోజుల విగ్రహ, యంత్ర, శిఖర ప్రతిష్ఠా పూజా నిబంధనలు పూర్తి కావడంతో మండల పూజ సందర్భంగా శిఖరానికి కుంభాభిషేకం, హోమం మరియు ప్రత్యేక పూజలు చేశారు .అంతేకాకుండా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రద్ధా భక్తులతో పూజల్లో పాల్గొని దేవీ కృపకు పాత్రులయ్యారు.

# మార్కండేయ నగర్‌లో మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన

**ప్రధానమంత్రి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక వైద్య శిబిరం**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని మార్కండేయ నగర్ బస్తీ దవాఖానలో గురువారం "ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్"లో భాగంగా మెగా వైద్య శిబిరం స్థానికుల సహకారంతో నిర్వహించారు . ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి (టీబీ) నుండి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఇచ్చిన పిలుపు మేరకు, ఈ శిబిరం రంగారెడ్డి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పాపారావు ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది. ఈ శిబిరం ద్వారా బస్తీ ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు, ముందస్తు వైద్య పరీక్షల ద్వారా రోగాన్ని తొందరగా గుర్తించి చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో టీబీ, హెచ్ఐవీ, బీపీ, సీవై-టీబీ వంటి పరీక్షలతో పాటు అవసరమైనవారికి ఎక్స్‌రే సౌకర్యం కూడా కల్పించారు. మొత్తం 205 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, 87 మంది సీవై-టీబీ పరీక్షలు, 97 మంది ఇన్ఫెక్షన్ స్క్రీనింగ్ పరీక్షలు, 20 మందికి ఎక్స్‌రేలు నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజలు





విశేషంగా స్పందించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత ఆరోగ్య పరీక్షల కోసం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దలు ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వం ఆరోగ్యంపై చూపుతున్న శ్రద్ధ అభినందనీయం. ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తే ప్రజల ఆరోగ్య స్థితి మెరుగవుతుంది. టీబీ వంటి వ్యాధులపై అవగాహన పెరిగి, సమయానికి చికిత్స అందుతుంది అని పేర్కొన్నారు. ఈ క్యాంపులో భూషం రమేష్, వీడెం రమేష్, కోట శ్యామ్, కోట పవన్, యాదగిరి భాస్కర్, ధనుంజయ్, టీ. గోపాల్ . వైద్య సిబ్బందిలో డాక్టర్ హుదా ఫిర్దోస్ రహీమ్, డాక్టర్ నరేష్, మధుబాబు, ఎర్వ కుమారస్వామి, రమేష్ రెడ్డి గౌరీ, ప్రేమ దేవి, అలాగే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, అనిత, చర్లరత్న తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి స్ఫూర్తిగా మారిన గోభక్తి

తొర్రూర్, జూలై 03(వార్త వేదిక సూర్య): నేటి ఆధునిక యుగంలో మనుషుల మధ్య విలువలు కోల్పోతున్న ఈ సమాజంలో, మానవతా స్ఫూర్తిని నిలబెట్టే వ్యక్తులు అరుదు. అలాంటి అరుదైన గొప్ప మనస్సుతో కూడిన నాయకుడు అనుమాండ్ల తిరుపతి రెడ్డి,కేవలం రాజకీయ సేవలకే పరిమితం కాకుండా, ధర్మ మార్గాన్ని, జీవరాశిపై ప్రేమను చూపిస్తూ...గోరక్షణకు కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తించారు. తొర్రూరు ప్రాంతంలోని గోశాలలో శాశ్వత షెడ్డు నిర్మాణానికి తన వంతుగా రూ.20,000 రూపాయలు విరాళాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చెప్పే పని కాదు.. చేసే పనిలోనే నిజమైన సేవ ఉంటుందన్నారు. గోమాత రక్షణ అంటే మన సంస్కృతి రక్షణ అని అన్నారు.తన చిన్ననాటి నుంచీ వ్యవసాయం, పశుపోషణతో అనుబంధం కలిగి ఉన్న తిరుపతి రెడ్డి, గోమాతను దైవస్వరూపంగా భావిస్తూ ఎల్లప్పుడూ గోరక్షణ ఉద్యమాలకు మద్దతుగా నిలిచారు.గోమాత మనకు ఆహారం, వ్యవసాయానికి సహాయమూ, అలాంటి జంతువులను కాపాడటం మన కర్తవ్యమే అని అన్నారు. ఆయన చేసిన విరాళం, గోమాతలకు రక్షణగా గోభక్తులు భావిస్తున్నారు.ఆయన గోమాత పట్ల చూపిన భక్తి భావనను చూసిన స్థానికులు, సామాజిక కార్యకర్తలు, రైతులు, గోప్రేమికులు పెద్ద ఎత్తున ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి నాయకులు ప్రతి గ్రామానికి అవసరం మాటలకంటే చేతల్లో విశ్వాసం ఉన్న వ్యక్తి తిరుపతి రెడ్డి అని అభినందిస్తున్నారు.ఆయన సప్తవిధ సేవా మార్గాల్లో ముందుండేలా నిరంతరం పనిచేస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. సామాజిక సేవా రంగంలో ఇటువంటి నేతలు కొద్దిమందే ఉన్నారని గోశాల నిర్వాహకులు పేర్కొన్నారు.

వారు మాట్లాడుతూ తిరుపతి రెడ్డి చేసిన విరాళం గోశాల



అభివృద్ధికి పెద్ద దిక్సూచి అవుతుంది. ఇతరులందరూ ఈ తత్వాన్ని అనుసరించాలి అన్నారు. గోశాల నిర్వాహకులు తిరుపతి రెడ్డి కుటుంబానికి శుభం కలగాలని, ఆయనకు గోమాత కృప ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థించారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జూలై 03(వార్త వేదిక సూర్య): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్, కురుమలగూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మరియు పెండింగ్‌లో ఉన్న పనులపై ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, చెట్లు నాలుగు రోజుల్లో తొలగించాలని అట్టి రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్,ఫారెస్ట్ అధికారుల్ని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. కురుమలగూడ జే ఎన్ ఆర్ ఎం అపార్ట్మెంట్ వాసులకి త్రాగడానికి మంచినీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల్ని



ఆదేశించారు.పలు అభివృద్ధి పనులు టెండర్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితిపై ఆరా తీయగా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణమని స్పష్టమైందన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులు, మున్సిపల్ డీఈ, ఏఈలు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

**అన్ని శాఖల్లో ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలు చేయాలి**

**జాతి జెండా పండుగగా ఎమ్మార్పీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**

మహేశ్వరం, జూలై 03(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ -1, గ్రూప్ -2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ, అధ్యక్షతన ఉద్యమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎమ్మార్పీఎస్ విజయం సాధించిందని అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణలో అన్ని శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు గెజిట్ విడుదలైన రాష్ట్ర ప్రభుత్వం



ఎస్సీ వర్గీకరణలో కేటాయించిన గ్రూప్ -1, గ్రూప్ - 2 , గ్రూప్ - 3 ప్రకారం కులధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని అన్నారు. దానివల్ల ప్రస్తుతం జరుగుతున్న విద్యా, ఉద్యోగ నియామకాల్లో మాదిగలు నష్టపోతున్నారని అన్నారు. కనుక ప్రభుత్వం ఈవిషయం మీద దృష్టి సారించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని అన్నారు. అలాగే ఎస్సీ ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగలకు దూరం చేయాలని చూస్తే సహించబోమని అన్నారు. అన్ని విద్యారంగ నియామకాల్లో, అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలైన తరువాతనే మాదిగ జాతికి గుర్తింపు, గౌరవం లభించిందని అన్నారు. అందువల్ల ఎస్సీ వర్గీకరణ విజయం తరువాత జరుగుతున్న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7న ఘనంగా నిర్వహించాలని , జాతి జెండా పండుగగా భావించి ఎమ్మార్పీఎస్ జెండాను గ్రామ గ్రామాన ఘనంగా ఎగురవేయాలని, ప్రతి గ్రామంలో ఆవిర్భావ సభలను పెద్ద ఎత్తున నిర్వహించి ఉద్యమానికి తోడ్పాటును అందించిన అన్ని కులాల పెద్దల్ని, వివిధ రాజకీయ పక్షాల నేతల్ని, ఉద్యోగస్తుల్ని సభలకు ఆహ్వానించి కృతజ్ఞతగా సన్మానించాలని కోరారు. పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్తంగా చేపట్టబోయే భవిష్యత్తు ఉద్యమ పోరాటానికి మన వర్గాలను సిద్ధం చేయాలని అందుకు నిర్మాణాత్మకంగా బలపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, చెదురుపల్లి లింగం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ, కొండని మహేందర్ మాదిగ, కృష్ణ మాదిగ, బక్కని శ్రీనివాస్ మాదిగ, ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, బక్కని లోకేష్ మాదిగ, బక్కని సుమన్ మాదిగ, బక్కని తాగూర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవస్థలకు అక్షర రూపమైన వార్త వేదిక సూర్య "ఓపెన్ మ్యాన్‌హోల్" కథనానికి అధికారుల స్పందన



రాంచరణ్ ఆయిల్ మిల్ రోడ్డులో
ఓపెన్ మ్యాన్‌హోల్
పరిష్కారం కోరుతున్న స్థానికులు!

మైలర్‌దేవ్‌పల్లి,02జులై (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డులో ఉన్న రాంచరణ్ ఆయిల్ మిల్ ప్రధాన రహదారి వద్ద డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత లేకపోవడం, చెత్తతో నిండిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులే తాత్కాలికంగా ఒక కర్రను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మ్యాన్‌హోల్ పూర్తిగా చెత్తా చెదారంతో మూసుకుపోవడం వల్ల డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతోందని, దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తించి త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తక్షణమే మ్యాన్‌హోల్‌కు మూత ఏర్పాటు చేసి, చెత్తను తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ఓల్డ్ కర్నూల్ రోడ్ వద్ద రాంచరణ్ ఆయిల్ మిల్ ప్రధాన రహదారిలో నెలల తరబడి ఉన్న ఓపెన్ డ్రైనేజీ మ్యాన్‌హోల్ సమస్యపై" వార్త వేదిక సూర్య"లో గురువారం ప్రచురితమైన "ఓపెన్ మ్యాన్‌హోల్" శీర్షికకు అధికారులు తక్షణమే స్పందించారు. గత మూడు నెలలుగా ఈ ప్రాంతంలో మ్యాన్‌హోల్‌కు మూత లేకుండా చెత్తతో నిండిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోయింది. అయితే " వార్త వేదిక సూర్య" పత్రికలో వచ్చిన కథనం ద్వారా ఈ సమస్యపై దృష్టి వెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవడం అభినందనియం



మన్నారు.

ఈ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చిన అధికారులకు, అలాగే ప్రజల గొంతుకగా నిలిచిన" వార్త వేదిక సూర్య " పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బుద్వేల్ స్టేషన్ వద్ద బ్రిడ్జ్ లేక ప్రయాణికుల అవస్థలు

**-రైల్వే మేనేజర్‌కు ఎంపీ లేఖ**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేదా అండర్‌పాస్ నిర్మించాలని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ ఉదయనాథ్‌కు లేఖ రాశారు. నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, వేంకటేశ్వర కాలనీల ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రైల్వే ట్రాక్ దాటి 4 కిలోమీటర్ల మేర అదనంగా నడవాల్సి వస్తోందని, ఇది ప్రమాదకరమని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం బీజేపీ చేవెళ్ల పార్లమెంటరీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, రంగారెడ్డి బీసీ మోర్చా కార్యదర్శి నెల్లుట్ల జగన్, సోషల్ మీడియా కన్వీనర్ సోల్కర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు విజయ్ కుమార్, రాజు, రామారావు, చంద్రశేఖర్, శంకర్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## పివైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ




**భూదాన్ పోచంపల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య):**
విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయంబర్మెంట్స్,స్కాలర్షిప్ రూ.7,500 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ ముఖి గ్రామం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంజనీరింగ్ కళాశాలలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్మెంట్స్ పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, 18 నెలలు పూర్తవుతున్న విద్యార్థులకు ఫీజు రేబర్మెట్స్ స్కాలర్షిప్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు రైతు బీమా పెన్షన్లు సంక్షేమ పథకాలకు నిధులు చెల్లిస్తున్న విద్యా ర్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్మెంట్స్‌కు మాత్రం ఎందుకు బడ్జెట్ లేదని ప్రశ్నించారు.

మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రతినెలా లక్షలో జీతాలు ఇస్తున్నారని, ప్రపంచ అందాల పోటీలు నిర్వహించి రెండు వందల కోట్లు ఖర్చు చేశారని, కాంట్రాక్టర్లకు కోట్లాది రూపా యలు బిల్లులు చెల్లిస్తున్నారు.

కానీ చదువుకునే పేద విద్యార్థులకు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. అధిక డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ప్రతినిధులు గోరుగంటి ముత్యాలు, లావణ్య, దీప్తి, లక్ష్మీనారాయణ, మహేందర్ రెడ్డి,సాయి గణేష్,లోకేష్, శేఖర్ రెడ్డి,గణేష్,మౌనిక, ఇందు, చంద్రయ్య, సంధ్య, మానస, లావణ్య, నందిని, ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు గణం అంజయ్య

**సంస్థాన్ నారాయణపురం,జూలై 03(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రతి ఊర్లో ఇండ్లు లేని నిరుపేదలకు అందిచాలి లక్ష్యం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో పార్టీలకు అతీతంగా ప్రతి పేదవారికి అందే విధంగా పని చేస్తూ ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇండ్ల నిర్మాణం కై కమిటీ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మరియు కార్యకర్తలు ఇండ్ల నిర్మాణం పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు గణం అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలగోని గోపాల్, కోడూరి బీరయ్య ,కోడూరి గాలయ్య ,చేర్కుపల్లి సత్తయ్య,రోమ్ముల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలి

### విద్యాశాఖ బడ్జెట్‌ను 15% పెంచుతామని మేనిఫెస్టో లో చెప్పి 7 శాతంకు పరిమితం...

### ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా ముఖ్యమంత్రి సందర్శించారా

### బిజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్...

**నాంపల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య):**
ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని అని బిజెవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం బిజెవైఎం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ బడ్జెట్ ను 15 % పెంచుతామని మేనిఫెస్టో లో చెప్పి 7% శాతంకు పరిమితం చేశారు అని ఆయన అన్నారు.ప్రభుత్వ తీరుతో ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరుగుతోంది ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై నియంత్రణ లేదు.విద్యా సంవత్సరం మొదలైనా విద్యా శాఖ మీద రేవంత్ రెడ్డి కనీసం సమీక్ష చేయలేదు అని ఆయన అన్నారు.విద్యార్థుల సమస్యలపై బీజేవైఎం ప్రభుత్వంపై ఒత్తిడి



తెస్తాం అన్నారు. తెలంగాణ రాష్టంలో ప్రభుత్వాలు మారిన విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తోంది అని మండిపడ్డారు.ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా ముఖ్యమంత్రి సందర్శించారా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్నారు.స్కూల్ ప్రారంభం నుండి కొంతమంది విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందలేధని,



యూనిఫాంలు సైజులు చిన్నగా వస్తున్నాయని విద్యార్థులు తేలిపారు. ప్రభుత్వం వెంటనే పుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థి సైజుని బట్టి అంధచేయాలని, ఆహారం పరిశుభ్రంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పొలగోని శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు నాంపల్లి శివ, నాంపల్లి శంకర్, పంగ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణి

**వలిగొండ, జూలై 03(వార్త వేదిక సూర్య):**
మండలపరిధిలోని ఆరూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జంగారెడ్డిపల్లికి చెందిన విద్యార్థినులకు బాలికల విద్యను ప్రోత్సహించాలని అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బుస్స శంకరయ్య వారి కుమారులు రమేష్, నాగరాజు ల



సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చేతుల మీదుగా గురువారం సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజబాబు, చిలకమర్రి విష్ణుమూర్తి, లత, ఆనంద్ ప్రసాద్, వీరస్వామి, శ్రవణ్, శ్రీదేవి ,మంజుల, నస్రీన్ బిక్షపతి ,వేలంగిని, గంజి చండీదాస్ పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సజ్జు నియామకం

**వలిగొండ, జూలై 03(వార్త వేదిక సూర్య):**
బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన పంజా సజావర్ అలీ సజ్జుని నియమిస్తూ బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్య గురువారం నాగారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు న్యాయం జరిగేంత వరకు వివిధ పద్ధతులలో ఉద్యమాలు చేయడమే తమ విధానం అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదని 76 ఏళ్ల తర్వాత కూడా చట్టసభలలో వాటా కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్




సజావుగా జరగాలని అన్నారు. చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని. గ్రామా మండల జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన అనంతరం పంజా సజ్జు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు, జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని, బీసీ కులాల ఐక్యత కోసం, బీసీల హక్కుల సాధన కోసం వారి సంక్షేమానికి అభ్యున్నతికి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెలిదే నాగేశ్వర్ , పోలు నాగయ్య, పలుసం రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పలువురి ఆర్థిక సాయం

**వలిగొండ, జూలై 03(వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని ఆరూర్ గ్రామానికి చెందిన బోళ్ల శేఖర్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో వారి కుటుంబానికి అదే గ్రామశనికి చెందిన సి ఎన్ రెడ్డి 6 వేలు, తుమ్మల నర్సయ్య సేవా సమితి నుండి 6 వేలు, చిట్టెడి జనార్దన్ రెడ్డి 5 వేలు,



పలువురు గ్రామస్థులు 7 వేల రూపాయల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారి నారసింహ రెడ్డి, చిల్కమర్రి కనకాచారి, పోలేపాక చంద్రయ్య, బండి రవికుమార్, ఆవుల స్వామీ, ఆవుల బిక్షపతి, ఆవుల సత్యనారాయణ, ఓరుగంటి రాం చెంద్రమ్, చెమ్మయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

# 13న జరిగే తెలుగు సంస్కృతి సాహితి జాతీయ పురస్కారాలను జయప్రదం చేయండి

### తెలుగు సంస్కృతి సాహితీ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మజీ డాక్టర్ మాచవరం గౌరీ శంకర్, జాతీయ అవార్డు గ్రహీత ఆర్ బిరాములు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 03(వార్త వేదిక సూర్య):**
తెలుగు సంస్కృ సాహితి సేవా ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గురు రవీందర్ నాథ్ ఠాగూర్ జయంతి పురస్కరించుకొని. వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారు జాతీయ నవ స్ఫూర్తితో. మరియు అన్ని రంగాల కళాకారులను గుర్తించే విధంగా. ఏర్పాటు చేస్తున్నామని. సీనియర్ జర్నలిస్ట్ ఉత్తమ జాతి అవార్డు గ్రహీత ఆర్.బి రాములు విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది.

13/07/2025 లో తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు వారి గురు రవీందర్ నాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాదులో నీ చిక్కడపల్లి ఏర్పాటు చేయడం జరిగింది. నంది. స్వర్ణ కంకణం. ఐరావతం. కామదేవు. మరియు లైఫ్ టైం. ఆచివెంట్. లెజెండరీ. పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోగలరని






అన్నారు.జర్నలిజం, సామాజిక సేవా కార్యక్రమాలు.

ఆధ్యాత్మికం. రంజు వావిద్యం. సాహిత్యం రచన. కవులు కళాకారులు. సంగీతం. నృత్యం. భరతనాట్యం. కుంచపూడి. కోలాటం. చిత్రలేఖనం. శిల్పా, నాటకం. జానపదం. మిమిక్రీ .అవధానం విద్యా వైద్యం. ఇంద్రా జాలం. హరికథలు బుర్రకథలు రంగస్థల కళాకారులు యోగ డెవలప్ హార్మోనియం భజన కల సామాజిక సేవ క్రీడలు పర్యావరణ పరిరక్షణ గ్రామీణ అభివృద్ధి పరిచే యువజన సంఘాలు మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం శ్రమతో కూడిన పనిని తమ ఆటపాటలతో చేస్తూ జీవనం సాగిస్తున్నారు కళాకల కోసం కాదు కళా ప్రజల కోసమని గొంతెత్తి చాటించేలా కళాకారులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారి యొక్క ప్రతిభను గుర్తించి వారికి ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు బట్టు శ్రీనివాస్ రావు తెలియజేయడం జరిగింది.


తేదీ 13/7/2025 వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరుగుచున్నది. 99 8527 5385/73 82 59 28 52 చేసుకొని ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నట్లు యాజమాన్య సంస్థ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ కళాకారులు ఆంధ్రప్రదేశ్ కళాకారులు తమిళనాడు కర్ణాటక ఒరిస్సాతదితర ప్రాంతాల కళాకారులు పాల్గొన్నారు

## శ్రీ మత్స్యగిరి ఆలయంలో టెండర్ కామ్ బహిరంగ వేలం

**వలిగొండ, జులై 3 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలోని టెండర్లు జూన్ 5,18,28 వ తేదీలలో వాయిదా పడ్డ దుకాణ సముదాయాలకు తిరిగి ఈ నెల 9 వ తేదీ బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్తా కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ లో టెండర్ కామ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వరదలకు కొట్టుకుపోయిన బ్రిడ్జికి సొంత నిధులతో మరమ్మతులు చేయించిన బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,జూలై 03(వార్త వేదిక సూర్య):**
మండలంలోని. అల్లందేవిచెర్వు గ్రామంలోని రైతులు పొలాలకు వెళ్లే రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో ట్రాక్టర్లు మరియు రైతుకూలీలను తీసుకువచ్చే ఆటోలు మరియు ట్రాక్టర్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు మరియు రైతు కూలీలు సుర్వి రాజుగౌడ్ గారి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి గత మూడు సంవత్సరాల క్రితం తన సొంత నిధులతో బ్రిడ్జిని వేయించడం జరిగింది,కానీ ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు అట్టి బ్రిడ్జి కొట్టుకుపోవడంతో మళ్లీ రైతుల విజ్ఞప్తి మేరకు ఈరోజు రాజు గౌడ్ గారు అట్టి బ్రిడ్జి మరమ్మతు కార్యక్రమాలను చేయించి మళ్లీ తిరిగి ఆ యొక్క రోడ్డును రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది



దానికి అల్లందేవిచెర్వు గ్రామ రైతులు వారికి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని దేశానికి వెన్నెముక రైతన్న అని,రైతులకు సేవ చేసే భాగ్యం తనకు కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సుర్వి రవి గౌడ్,గుండు రవి గౌడ్,గుండు మల్లేశం గౌడ్, సుర్వి కృష్ణ గౌడ్,సుర్వి కిష్టయ్య గౌడ్, అంతటి అంజయ్య గౌడ్, గోధుమ గడ్డ మల్లారెడ్డి,ఏర్పుల




రాములు,సుర్వి జంగయ్య గౌడ్,సుర్వి పరమేష్ గౌడ్ సుర్వి నగేష్ గౌడ్ సుర్వి నరేష్ గౌడ్, సుర్వి జంగయ్య గౌడ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి భరోసా కల్పించిన బాల్య స్నేహితులు

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన రెడ్డిపల్లి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన సత్తయ్య కుటుంబానికి 2007 -2008 పదో తరగతి బాల్యమిత్రులు గురువారం నాడు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 21,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల స్నేహితులు వెంకన్న, నరేష్, బాలరాజు, మహేష్, పరుశరాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ యువకుడు మృతి



**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణానికి చెందిన ఏగురి సుధాకర్ (30) వ్యక్తిగత కారణాలతో పురుగుల మందు (గడ్డి) 5 రోజుల క్రితం సేవించి అపారస్మితిలోకి వెళ్ళారు. ఆ వెంటనే కుటుంబ సభ్యులను గమనించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం నాడు సుధాకర్ మృతి చెందారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు మండలం సధార్శపూర్ (పర్రెపాడు) గ్రామానికి చెందిన ఏగూరి స్వరూపకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు చిన్నతనంలో ఉండగానే భర్త ఆకాల మరణం పొందారు. స్వరూప జీవన ఉపాధి కోసం ఇద్దరు తన పిల్లలను తీసుకోని మోత్కూరు పట్టణానికి వలస వచ్చారు. స్థానికంగా కొత్త బస్టాండ్ ఎదురుగా ఎస్సీ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇళ్లలో హొటల్‌లలో పనిచేస్తూ తన ఇద్దరు పిల్లలను చదివిస్తూ కుటుంబాన్ని పోషించేదని తెలిపారు. కుమారులు ఎదిగిన తర్వాత పెద్ద కుమారుడైన దేవదాసు హైదరాబాద్ లో కూలీ నాలీ పనులు చేస్తూ మోత్కూరు పట్టణానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన ఓ అమ్మాయిని 3ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకొని హైదరాబాద్ లోనే నివసిస్తున్నాడు.

చిన్న కుమారుడైన సుధాకర్ స్థానికంగా ఉంటూ తన వృత్తిలో భాగంగా బ్యాండ్ వాయిస్తూ జీవనం సాగిస్తూ హొటల్ లో పనిచేస్తున్న అమ్మకు తోడుగా ఉంటున్నాడు. చిన్న కుమారుడు సుధాకర్ ఆకాల మరణంతో అతని తల్లి స్వరూప శోకసముద్రంలో మునిగిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన సుధాకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బోడ బాబురావు దాతలను కోరారు.




## దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను జయప్రదం చేయాలి

**వలిగొండ, జులై 3 (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలో నేడు నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను మండలంలోని తెలంగాణ వాదులు, దొడ్డి కొమరయ్య అభిమాన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి రక్తపు చుక్కను చిందించి ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి అసువులు బాసిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అని ఆయన అన్నారు.

## రైతుకు పాము కాటు : పరిస్థితి విషమం

### భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలింపు



**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** మండలంలోని దాచారం గ్రామంలో ఓ రైతు పాము గురైన సంఘటన గురువారం నాడు చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. గ్రామానికి చెందిన చిల్లర ప్రశాంత్ అనే యువకుడు తన వ్యవసాయ పొలంలో వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో ఆకస్మికంగా నీటిలో పాము అతన్ని కాటేసింది. పాముకాటుకు గురైన వెంటనే స్పందించిన స్థానికులు ఆయనను మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స తదనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ లో ఆయనను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 ఈ. ఎం. టి. తొంట భాస్కర్ పైలెట్ పైలెట్ లాదినేని సోమేశ్వర్ తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని 108 సిబ్బంది తెలిపారు.

## పెద్దమ్మ ఆలయం నుండి బిక్కేరు వాగు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి : సిపిఐ డిమాండ్

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పెద్దమ్మ ఆలయం నుండి బిక్కేరు వాగు (స్మశాన వాటిక ) దారిలో సీసీ రోడ్డు నిర్మించాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు సి.సి. రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మోత్కూరు మున్సిపాలిటీ ఎక్కువ



జనాభా ఉండటంతో పాటు ప్రతినిత్యం ఏదో కారణాల వల్ల రోజుకు ఒక్కరు చొప్పున మరణిస్తున్నారన్నారని అన్నారు. మరణించిన మృతదేహాలను ఊరుకు దిక్కైన బిక్కేరు వాగులోకి వెళ్తుంటారని ప్రజలు ఇక్కడి నుంచి వెళ్లాలంటే అంతా బురద మాయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా స్మశాన వాటి నిర్మాణ పనులకు కోటి రూపాయలకు మంజురైనందున ఆ నిధులలో ఈ సి.సి రోడ్డు, దింపుడు కళ్లెం చోట 6 విద్యుత్ స్తంభాలతోపాటు నిరంతరం నీటి సరఫరా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, సిపిఐ సీనియర్ నాయకులు తాడూరి లక్ష్మి నర్సయ్య, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి గొలుసుల యాదగిరి, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడుగా రామచందర్ రావు ఎంపిక పట్ల హర్షం



**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్ రామచందర్ రావు ఎంపిక పట్ల భాజపా మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం హర్షం వ్యక్తం చేశారు. గురువారం మల్లేశం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రామచందర్ రావు ప్రతినిత్యం విద్యార్థి, యువజన సంఘాల ప్రజాసమస్యలే ధ్యేయంగా గతం 35ఏళ్లుగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నుంచి ఎమ్మెల్సీ దాకా అంచలంచెలుగా ఎదిగారని అన్నారు. రామచందర్ రావు నాయకత్వంలో భా.జ.పా. రాష్ట్రంలో బలోపేతం కానుందని తెలిపారు. రామచందర్ రావు ఎంపిక చేసిన భాజపార్ట జాతీయ కమిటీకి మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

## దాచారం ఉన్నత పాఠశాలలో చెట్టు -అమ్మ కార్యక్రమం...

**మోత్కూరు,జూలై 03(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు చెట్టు – అమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య హాజరై మాట్లాడుతూ ఓ చెట్టు లాగా మనిషి నిస్వార్థంగా జీవించాలని అన్నారు. మొక్కలను నాటుతూ వాటి వలన మనం ఉపయోగం పొందుతూ ముందు తరాలకు కూడా వాటి ఫలితాలను అందించాలని కోరారు.. మొక్కల వలన వాతావరణ



కాలుష్యం అంతరించిపోతుందని, స్వచ్ఛమైన గాలి మనకి లభిస్తుందన్నారు. అమ్మలా లాలిస్తూ మనకోసమే జీవిస్తుందని. అందుకే చెట్టు ఎప్పటికైనా అమ్మ అవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చెట్ల వలన ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నుంచే పేదలందరికీ రేషన్ కార్డు పంపిణీకి శ్రీకారం

### - తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమానికి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజక వర్గం నుంచే శ్రీకారం చుట్టనున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఈనెల 14న తన జన్మదినం సందర్భంగా తిరుమలగిరి మండలంలోని మాలిపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న సభ సన్నాహాక సమావేశం గురువారం నాడు మోత్కూరు మండల కేంద్రంలోని మధుర మీనాక్షిలో జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సామేల్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా కలుపుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తుంగతుర్తి నియోజక వర్గంలో ప్రధానంగా పేరుకపోయిన మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్సు డిపో, 30 ఆసుపత్రి, రెవిన్యూ డివిజన్ నియోజకవర్గ, పునాది గాని కాల్వ,



తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం, తుంగతుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ సభ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చి , తుంగతుర్తిని అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏ.ప ఐ.డి.సీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మి నర్సింహ్మా రెడ్డి , అవిశెట్టి అవిలిమల్లు, మండల పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాసరెడ్డి, మహ్మద్ సమీర్, పోచం జగన్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, కురిమిళ్ళ ప్రమీల, స్థానిక కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను నేత, పల్లపు సమ్మయ్య, బయ్యని రాజు, కోమటి జనార్దన్, ఫాలోజు శేఖరా చారి, సుంకిశాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో మార్పు వచ్చే విధంగా వార్డు అధికారులందరూ విధులు నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**ఆలేరు,జూలై 03(వార్త వేదిక సూర్య):** వార్డులలో పర్యటించి వార్డులో మార్పు వచ్చే విధంగా వార్డు అధికారులందరూ విధిగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా ఆలేరు మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్స్, ఆర్.పి లు మరియు సిబ్బందితో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...వార్డు అధికారులందరూ ఖచ్చితంగా వార్డులలో ఉండి ప్రజల సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలన్నారు. సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ తప్పక నిర్వహించాలన్నారు. ప్రతి రోజు డ్రైన్స్ శుభ్రపరచి వార్డులో శుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. వార్డు లలో తిరిగి ఖచ్చితంగా టాక్స్ కలెక్షన్ వసులు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచాలన్నారు. ప్రతి వార్డులలో వార్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు తెలిపారు.వార్డులలో బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్ లు నమోదు చేసి పెండింగ్ ఉండకుండా ప్రజలకు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధి దారులు త్వరిత గతముగా పూర్తి చేయాలనీ లబ్ధిదారులకు స్పష్టంగా ప్రేరేపణ చేయాలన్నారు. ఆర్‌పి.లు వార్డులలో తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.వార్డు



అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశిం చారు. అనంతరం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను అదనపు కలెక్టర్ పరిశీలిం చారు. లబ్ధిదారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా కట్టుకోవాలన్నారు.బేస్మెంట్, పిల్లర్, స్లాబ్ లెవల్‌లో పూర్తయిన వారికి విడతల వారీగా మీ ఖాతాలో జమ అవుతాయన్నారు. ముందుగా బేస్మెంట్ లెవల్ పూర్తయిన లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారికి తెలిపారు.ఇంటి పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేయాలన్నారు.

తదుపరి 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సి పాలిటీ పరిధిలో అదనపు కలెక్టర్ మొక్క నాటి నీరు పోశారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డు అధికారులు, పాల్గొన్నారు.

# దుబ్బాకలో ప్రమాదకరంగా గుంతలు : వరి నాట్లతో నిరసన తెలిపిన సిపిఎం

**రామన్నపేట, జూలై 03(వార్త వేదిక సూర్య):** దుబ్బాక గ్రామంలో గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రామన్నపేట -అమ్మనబోలు ప్రధాన రోడ్డును నూతనంగా నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం దుబ్బాక గ్రామ సిపిఎం ఆధ్వర్యంలో చెరువును తలపిస్తున్న రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట– అమ్మన బోలు రోడ్డు వర్షాలకు గుంతల మయంగా మారి ప్రమాదాలు కు కారణమవుతుందని అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని వర్షం వస్తే రోడ్లు మొత్తం చెరువుమయంగా మారి ప్రజలు ఇబ్బందిగా మారుతున్నారని వెంటనే అధికారులు నూతన రోడ్డు వేసి దుబ్బాకలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన తక్షణ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలను సమీకరించి రామన్నపేట ఆర్ & బి కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గట్టు



నరసింహ, పైళ్ళ పాపయ్య, డివైఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్, గుండాల అనిల్, పుట్టల ఉదయ్ కుమార్,గాదె రాజకుమార్,గట్టు సుందర్, పైళ్ల లింగస్వామి,గుండాల అక్షిత,గట్టు రమణ,గుండాల సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల బాటను ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం

**భువనగిరి, జూలై 03(వార్త వేదిక సూర్య):** రైతుల బాటను ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కిలారి మాధవరావు పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య కోరారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని జమ్మాపురం గ్రామ పరిధిలో కబ్జా చేసిన బాటను వారు పరిశీలించి, మాట్లాడారు. సుమారు 30 మంది రైతుల 70 ఎకరాల భూమి కి ఉన్న బాటను జమ్మాపురం గ్రామం ఏర్పడక ముందు ఉన్నటువంటి బాటను ఇప్పటికీ ఆ గ్రామ రైతులు గ్రామస్తులు అదే బాట వెంబడి నడుస్తున్నారు. ఈమధ్య కాలంలో కిలారి మాధవరావు అనే వ్యక్తి , అతని అనుచరులతో కలిసి బాటను మూసివేసు గోడ నిర్మాణం చేపడుతున్నారు. బాటలో గోడ నిర్మాణం చేస్తున్న సందర్భంలో రైతులు విషయం తెలుసుకొని వారిని అడ్డుకున్నారు. వెంటనే



భువనగిరి సిపిఎం మండల కమిటీ తరఫున జమాపురం బాటను కబ్జా చేసిన స్థలాన్ని పరిశీలించి, రెవిన్యూ అధికారులకు సమాచారాన్ని అందజేశారు. సమాచారం అందుకున్న భువనగిరి తాసిల్దార్ అంజిరెడ్డి సంబంధిత స్థలాన్ని పరిశీలించి , రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి పారదర్శకంగా బాట సర్వేను పంచనామా సర్వే నిర్వహించి, గ్రామస్తులకు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేశం , రైతులు లూథియానా, ఆరోగ్యం, స్వర్ణ,లుర్తయ్య, ఆగప్ప, బల్ల రాజు, ఆంటోని, ఇన్ని సెంటు, బాలస్వామి, ఎన్నాశమ్మ, మరియమ్మ లు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**రామన్నపేట, జూలై 03(వార్త వేదిక సూర్య):** రేషన్ కార్డు దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వేగవంతం చేసి అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు అంది ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహుదూర్ కు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదలకు సకాలంలో రేషన్ కార్డును అందివ్వాలని అన్నారు.దరఖాస్తు చేసుకొని 15 రోజులు గడుస్తున్న రోజు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ,మీ సేవకేంద్రాల చుట్టూ ప్రజలు తిరగాల్సి వస్తుందనిఅన్నారు. అధికారులు భూభారతి పేరుతో గ్రామాలలో తిరగడం మూలంగా దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు. తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి నూతన కార్డులను అందివ్వాలని అన్నారు. దరఖాస్తుకు స్పందించిన తహసిల్దార్ సెక్షన్ అధికారులను పిలిచి సమీక్షించి వెంటనే పూర్తి చేస్తామని



తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్,మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రావణ్ కుమార్ ప్రజానాట్యమడుగు జిల్లా అధ్యక్షుడు గంటపాక శివ కుమార్, శాఖా కార్యదర్శులు గోగు లింగస్వామి శానకొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్, ఆమనగంటి శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## టీ.ఎస్ యు.టి.ఎఫ్ సభ్యత నమోదు

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** 2025–2026 టీఎస్ యుటిఎఫ్ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం వివిధ పాఠశాలలో యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వెంకటాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్నటువంటి పెండింగ్ లో ఉన్న బిల్లును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. అదేవిధంగా నగదు రహిత వైద్యం అందించే హెల్త్ కార్డును త్వరగా జారీ చేయాలని ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలను చేపట్టాలని ప్రభుత్వాన్ని చేశారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మానుపాటి యాదయ్య., పులకరం వెంకటేష్, వెంకటరామ్ రెడ్డి , బత్తుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** సీజన్ వ్యాధులపై విద్యార్థులు అప్రపత్తంగా ఉండాలని మోత్కూరు పి.హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. గురువారం నాడు మున్సిపల్ పరిధిలోని గురుకుల పాఠశాల, కళాశాల,, బిసి హాస్టల్ (బాలుర) విద్యార్థులకు మెడికల్ చెక్ అప్ చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కిచెన్ రూమ్ , స్టోరేజ్ రూములను పరిశీలించి, చేతుల పరిశు భ్రంగా పాటించకపోవడం వలన కలిగే దుష్పరిణామాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## చౌటుప్పల్ నూతన మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డిని శాలువాతో సత్కరించిన సిపిఐ నాయకులు

**చౌటుప్పల్, జూలై 03(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటి నూతన కమిషనర్‌గా నియమితులైన గుత్తా వెంకటరామిరెడ్డినీ గురువారం మర్యాద పూర్వకంగా సిపిఐ నాయకులు శాలువాతో సత్కారం చేసారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పలు సమస్యల్ని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు, కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కలిసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నరసింహ, బద్దుల సుధాకర్, బోయ మంకులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి

**- ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఆలేరు,జూలై 03(వార్త వేదిక సూర్య):** నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథిగా



హాజరవుతున్నారని ఈ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు హాజరు కావాలని కోరారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నిదానంతో బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్న తరుణంలో నేడు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని, రాబోవు స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## భారత్ టుడే రిపోర్టర్ శ్రీనివాస్‌ను పరామర్శించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**యాదగిరిగుట్ట టౌన్,జూలై 03(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, భారత్ టుడే స్టాఫ్ రిపోర్టర్ భువనగిరి శ్రీనివాస్ తండ్రి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. గురువారం రోజున వారి ఇంటికి వెళ్లి పరమార్శించి మనో ధైర్యాన్ని కల్పించిన లితెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారితో పాటు యాదగిరిగుట్ట టీజేయు మండల అధ్యక్షులు రాజు, సీనియర్ జర్నలిస్టు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం

**-భగవంత్ రావు మృతి గ్రామ ప్రజలకు తీరని లోటు**

**-రుద్రాయిగూడెం గ్రామంలో భగవంత్ రావు అంతిమ యాత్ర లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూలై 3(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలం రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రుద్రాయిగూడెం గ్రామంలో భగవంత్ రావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ భగవంత్ రావు మృతి గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు. భగవంత్ రావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంత్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్లు మాధవరం శ్రీనివాస్ రావు, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, టీవీఎన్ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపు రావు, మాధవరం జనార్దన్ రావు, ఉప్పుగంటి ప్రశాంత్ రావు,గొడుగు వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ,ఎర్ర యాదగిరి,నాగవరం వెంకటేశ్వర్ రావు, తండు వెంకటయ్య, పాత్లవత్ దశ్రు నాయక్,నాగవరం రాజ్, తండు చంద్రయ్య, శ్రీనివాస్ చారి,గుర్రం సురేష్,చరణ్,తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ చౌటుప్పల మండల ఏడవ మసభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చలగోని గాలయ్య**

**చౌటుప్పల్, జూలై 03(వార్త వేదిక సూర్య):**
ఈ నెల 13వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే సిపిఐ చౌటుప్పల్ మండల 7వ మహాసభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. నేడు పట్టణ కేంద్రంలో మహాసభ కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని,అనేక ప్రజాపోరాటాలు త్యాగాలు చేసిన సిపిఐ పార్టీ ఎన్నో ఒడిదుకులను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ సిపిఐ అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పార్టీలకు అతీతంగా



పనిచేయాలని, అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్త మన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నరసింహా, బద్దుల సుధాకర్, బోయ మంకులు పాల్గొన్నారు.

# నాలాల వెంబడి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**లేకపోతే భవిష్యత్తులో చెరువు నీరు బయటకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది**

**బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్**

**చౌటుప్పల్, జూలై 03(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో నాలాల వెంబడి నిర్వహిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన అన్నారు గురువారం బిజెపి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్లో ఉన్న నాళాలను వారు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఇట్టి నాలాకి ఇరువైపులా నాలాను ఆక్రమిస్తూ ఇటీవల బోరు వేసి నిర్మాణాలు చేయుచున్నారు. ఇట్టి స్థలంలో గతంలో అక్రమ నిర్మాణాలు చేయగా అప్పటి కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం తొలగించడం జరిగినది. ఇప్పుడు మళ్లీ అదే స్థలంలో నిర్మాణాలు చేయుచున్నందున వానాకాలంలో అధిక వర్ష పాతం నమోదైతే ఊర చెరువులో నుండి వచ్చిన నీరు బయటకు వెళ్లకుండా బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నది. కావున తక్షణమే ఇట్టి అక్రమ నిర్మాణాలు



నిలుపుదల చేయాలని ఆమె కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేశారు. మరియు చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ దగ్గర కొంతమంది నాయకుల అండదండలతోటి గవర్నమెంట్ స్థలం కబ్జా చేసి బోరు వెయ్యడం జరిగింది ఈ యొక్క స్థలాన్ని రక్షించవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ దూడల భిక్షం గాచిడ్ రమణ గోని శంకరయ్య కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు ఉబ్బు బిక్షపతి కట్ట కృష్ణ కాసుల వెంకటేశం



గోశిక పురుషోత్తం వనం ధనంజయ కడారి ఐలయ్య ఉప్మాగుల నాగరాజు పబ్బు వంశీ గౌడ్ గుండబోయిన వేణు ఓరగంటి భానుప్రకాష్ కానుగు శేఖర్ ఇటుకల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యవర్గం

**జగిత్యాల,జూలై 03(వార్త వేదిక సూర్య):** ఇటీవల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో టిడబ్ల్యూజేఎఫ్ మహాసభ నిర్వహించుకుని జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంజీవరాజు, కార్యదర్శి మెన్నేని రవీందర్రావులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పుష్పగుచ్చాని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలను మంజూరు చేయాలని కోరాగా దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కార్యవర్గం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు రాగం రమేష్, ఉత్తం



మహేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికర్ మెన్నేని శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిల సత్యనారాయణ, ములకల రాజేష్, వేముల కృష్ణకుమార్, ఎండి ఆజం, కదలి మోహన్ రావు, గోపని నరేందర్ రావు, అట్లా నగేష్, కొప్పుల శ్రీధర్ , సభ్యులు గంగాధర్, శ్రీదర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమలో కొనసాగుతున్న రెస్క్యూ సహాయక చర్యలు

- **జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.**
- **61 మంది కార్మికులు సురక్షితం**
- **ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 23 మంది క్షతగాత్రులు**
- **కోలుకున్న 12 మంది క్షతగాత్రులకు డిశ్చార్జి**
- **31 మంది కార్మికుల గుర్తింపు.**
- **ఇంకా గుర్తించని 7 మంది కార్మికుల మృతదేహాలు**
- **మృతి చెందిన 21 మంది కార్మికుల కుటుంబాలకు రూ.లక్ష తక్షణ ఆర్థిక సాయం**
- **34 మంది క్షతగాత్రులకు రూ.50 వేల చెల్లింపు**
- **ఆచూకీ తెలియని కార్మికుల కుటుంబాలకు రూ. 10వేల తాత్కాలిక సహాయం**

**సంగారెడ్డి, జూలై 03(వార్త వేదిక సూర్య):** పటాన్ చెరువు మండలం పాశ మైలారం సిగాచి పరిశ్రమలో రెస్క్యూ ఆపరేషన్ సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. సిగాచి ఫార్మా పరిశ్రమ ప్రమాద తాజా పరిస్థితులను కలెక్టర్ ప్రావిణ్య వివరించారు. పరిశ్రమలో మొత్తం 143 మంది కార్మికులు పనిచేస్తుండగా 61 మంది కార్మికులు సురక్షితం గా



ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా ఆసుపత్రిలో చికిత్స ప 23 మంది గాయాలైన కార్మికులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రిలో కోలుకున్న12 మంది కార్మికులను డిశ్చార్జి చేసి ఇంటికి పంపించినట్లు తెలిపారు. ప్రమాదకతమంలో మృతి చెందిన 31 మంది కార్మికుల గుర్తింపు ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు.

ఇంకా గుర్తించని 7 మంది కార్మికుల మృతదేహాలు గుర్తించాల్సి ఉందన్నారు. మృతదేహాలు గుర్తించిన 31 మంది కార్మికుల కుటుంబాలకు రూ. లక్ష తక్షణ ఆర్థిక సాయం అందజేసినట్లు




34 మంది క్షతగాత్రులకు రూ. 50 వేల రూపాయలు తక్షణ సహాయం చేసినట్లు తెలిపారు. ఇంకా ఆచూకీ తెలియని 9 మంది

కార్మికుల కుటుంబాలకు రూ. 10వేల తాత్కాలిక సహాయం అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. 29 మంది కార్మికుల కుటుంబాల రక్త పరీక్షలు ప్రయోగశాలలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 18 మంది రక్త నమూనాలు మృతుల రక్తనమోనులతో సరిపోయినట్లు తెలిపారు. ఇప్పటివరకు 37 మంది కార్మికులకు పోస్టుమార్టం పనులు పూర్తయినట్లు తెలిపారు.

# డిండి మండలంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**దేవరకొండ, జూలై 3(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన సందర్భంగా డిండి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరా రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి, యువజన కాంగ్రెస్ డిండి మండల





అధ్యక్షులు గడ్డమీది సాయి, యువజన కాంగ్రెస్ డిండి మండల వైస్ ప్రెసిడెంట్ ఎలిమినేటి వెన్నెల, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుమిత్ రెడ్డి, వంకేశ్వరం వెంకటయ్య, బాధమోని శ్రీనివాస్,మహ్మద్ ఖలీమ్, పల్ల ప్రభాకర్ రెడ్డి, చింతపల్లి నరేష్, నూకం వెంకటేష్, పోలం లక్ష్మణ్, భీముడు, కయ్యూమ్, ఉమర్, వావిల్లా సలయ్య, వావిల్లా అంజి, తీజ్ నాయక్, కిషన్, జంతుక వెంకటయ్య, రాజు, మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**దేవరకొండ, జూలై 3(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు చెట్లపల్లి శ్రీనివాస్ కొండమల్లేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 5000 రూపాయల విలువ చేసే నోట్ బుక్స్,బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ ఉచితంగా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల విద్యాధికారి ఆర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాస్ పేదపిల్లలు తన పిల్లలుగా భావిస్తూ, ఉచితంగా అందించడం వారి దానగుణానికి నిదర్శనం, చాలా ఆనందించదగ్గ విషయం. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె ఉదయ, మండల టిఆర్టియు ప్రెసిడెంట్ ఏ అంజయ్య ,పాఠశాల టీచర్స్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో
# సంతోష్ డిగ్రీ కళాశాల ప్రభంజనం

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):**
మాత్మగాంధీ యూనివర్సిటీ పరిధిలోని బుధవారం నాడు విడుదలైన వివిధ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో మోత్కూరు సంతోష్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్పులు సాధించాలని ఆ కళాశాల కరస్పాండెంట్ చౌగోని సత్యం గౌడ్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 6వ, సెమిస్టర్ పరీక్షల్లో ఎర్రోజు సౌమ్యశ్రీ 908, కంధాల జ్యోతి 8 36, ఎండి సోఫియా 768 4వ, సెమిస్టర్ పరీక్షలో బి.ఎస్సీ ఎండి అయేషా 888 2వ సెమిస్టర్ పరీక్ష లో బికాం కంప్యూటర్ లో పాక ప్రవళిక 784, మార్కులు సాధించినట్లు సత్యం చెప్పారు. అత్యధిక మార్పు సాధించిన విద్యార్థులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి, చైర్మన్ పారునంది సూరిబాబు శర్మ, లెక్చరర్లు పి సందీప్ రెడ్డి కె.మమత లు అభినందించారు.

# కరెంట్ స్తంభాన్ని తక్షణమే మార్చాలి

**విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**


**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రం లోని కాశవారిగూడెం కాలనీ ఇళ్ల పైన కరెంట్ స్తంభం ఉండటంతో స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ గమనించి తక్షణమే ఈ స్తంభాన్ని ఇళ్ల మధ్య లేకుండా దూరంగా



ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు చరవాణి ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గనగాని నర్సింహ్మా, మందుల సురేష్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బయ్యని రాజు, పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను నేత, ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదయ్య సుంకిశాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల్ మీరా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కాశవారిగూడెం చెందిన నాగుల్ మీరా అనే యువకుడు ఇటీవల బండమీద పడి అక్కడికక్కడే మృతి చెందిన పాఠకులకు తెలిసిందే. గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ నాగుల్ మీరా అలియాస్ (



సలీమ్) కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంట నగేష్, మందుల సురేష్ బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో విద్యార్థులకు
# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశం**

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):** గురుకులాలలో నాణ్యమైన భోజనానికి విద్యార్థులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. గురువారం



నాడు ఆయన మోత్కూరు ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.

వంటలో వాడుతున్న బియ్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించి... ఈ బియ్యాన్ని వెంటనే మార్చాలని విద్యార్థులకు రుచి కరమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ శారదను ఆదేశించారు. వంటలో వాడుతున్న నా సరుకులు నాణ్యమైన వస్తువులు మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్, ఎంపీడీవో బాలాజీ తదితరులు ఉన్నారు.





# కాటేదాన్ తిరుపతి రబ్బర్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం



**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా కాటేదాన్‌లోని నేతాజీ నగర్‌లో గురువారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభ వించింది. కార్ల రబ్బర్ మ్యాట్స్ తయారీ పరిశ్రమ అయిన తిరుపతి రబ్బర్ కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండగా, దట్టమైన నల్లటి పొగ చుట్టుముట్టింది. సమాచారం అందుకున్న వెంటనే రెండు అగ్నిమాపక యంత్రాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అయితే దట్టమైన పొగతో అగ్నిమాపక చర్యలు క్లిష్టంగా మారాయి. ప్రస్తుతం మంటలు అదుపులోకి రాకపోగా, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆస్తినష్టం భారీగానే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

# స్ఫూర్తిని చాటిన ప్లాస్టిక్ రహిత బ్యాగ్ దినోత్సవం

**ధంతలపల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య):**
ధంతలపల్లి మండలలోని స్థానిక అక్షర హై స్కూల్‌లో జరిగిన అంతర్జాతీయ ప్లాస్టిక్ నిర్మూలన దినోత్సవం




వేడుకలు స్ఫూర్తిని చాటాయి స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ సింగరపు యాకయ్య పర్యవేక్షణలో పదో తరగతి విద్యార్థిని కీర్తన దృశ్య శ్రవణ పరికరం ద్వారా ప్లాస్టిక్ గురించి తద్వారా అనర్థాల గురించి అద్భుతంగా మిగిలిన విద్యార్థిని విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని దీని ద్వారా మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని సుమారు 30 నిమిషాల పాటు వివిధ పద్ధతులలో దృశ్యశ్రవణ పరికరం ద్వారా వివరించారు. విద్యార్థిని ప్రసంగంపై పాఠశాల కరస్పాండెంట్ సింగారపు యాకయ్య ప్రశంసల జల్లు కురిపించారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు రఘురాం అశోక్ ఉపేందర్ అనిల్, మహేష్ ,మురళి మరియు ఉపాధ్యనియులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# వార్త వేదిక సూర్య కథనానికి స్పందించిన అధికారులు

**జల్లపల్లి శ్రీరామ్ కాలంలో డ్రైనేజీ మ్యాన్ హెూల్ సమస్య తీర్చిన అధికారులు**

**మహేశ్వరం, జూలై 03(వార్త వేదిక సూర్య):**
జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ స్థానిక కౌన్సిలర్ కంచె లక్ష్మీనారాయణ వార్త వేదిక సూర్య ప్రకటనకు స్పందించి సమస్య పరిష్కారం చేశారు, శ్రీరామ్ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు,

ఈ కార్యక్రమంలో జల్లపల్లి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ కంచె లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ కుమార్, జి.ఆంజనేయులు, ఎస్ నర సింహ, తదితరులు పాల్గొన్నారు.


వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA
02 Jul 2025 - Page 3
https://epaper.vaarthavedhikasurya.com/clip/8313
వార్త వేదిక సూర్య 3
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
జల్‌పల్లి శ్రీరామ్ కాలనీలో
ప్రమాదకరంగా మ్యాన్ హెూల్
పట్టించుకోని అధికారులు
నిర్లక్ష్యానికి కారకులు ఎవరు..?

# ఆటో డ్రైవర్ దారుణ హత్య




**పెద్ద శంకరంపేట జులై 3(వార్త వేదిక సూర్య):**
పెద్ద శంకరంపేట పరిధిలోగల కమలాపురం గ్రామంలో వ్యక్తి దారుణ హత్య బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది గ్రామస్తులు పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మెదక్ జిల్లా పెద్ద శంకరపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన తోట సుధాకర్ 45 ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.

ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంటి ఆరుబయట నిద్రించగా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి తోట సుధాకర్ పై దాడి చేయడంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయమే సంఘ టన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అల్లా దుర్గం సీఐ రేణుక రెడ్డి పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి అల్లదురు ఎస్ఐ శంకర్ ఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితి సంరక్షిం చారు. పోలీస్ జాగిలాలు క్లూస్ టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

తోట మానెమ్మ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు మృతుడికి భార్య ఇటీవలే సంవత్సరం క్రితం మరణించక ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.

## సి.సి.టి.విల ఏర్పాటు పట్ల
# ప్రజలకు అవగాహన కల్పించాలి




**నల్లగొండ,జూలై 3(వార్త వేదిక సూర్య):** దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండమల్లె పల్లి పోలీస్ స్టేషన్‌ను అర్ధ రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో నేర నియంత్రణలో భాగంగా సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిం చాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకొని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట కొండమల్లెపల్లి సి.ఐ నవీన్ కుమార్, యస్.ఐ అజ్మీరా రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి
## ఓటు హక్కు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

**సూర్యాపేట రెవెన్యూ అదనపుకలెక్టర్ రాంబాబు**

**మోత్కూరు,జూలై 03(వార్త వేదిక సూర్య):**
18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం నాడు తుంగతుర్తి నియోజకవర్గం లోమోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నంతపాఠశాలలో మండలంలోని ఉన్న బూత్‌లెవల్ ఆఫీసర్లు (బి.ఎల్.ఓ) లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బి ఎల్ ఓ తన పరిధిలో ఓటర్ల జాబితా పరిశీలనను నిష్పక్షపాతంగా (సమర్ధవంతంగా) నిర్వహిం చాల్సిన బాధ్యత ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలు చేర్చాలన్నారు. అదేవిధంగా ఇప్పటికే ఉన్నా ఓటర్ల వివరాలు పేర్లు తప్పు తడకలు ఉంటే సరి చేయాలని, మరణించిన ఓటర్లను సుమోట్‌గా తొలగించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. నూతన ఓటలా విధివిధానాలపై అధికారులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.జ్యోతి. ఆర్. ఐ. సుమన్, మండలంలోని అన్ని గ్రామాల బి ఎల్ వో లతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబానికి బాసటగా నిలిచిన గ్రామస్తులు

**మోత్కూరు, జూలై 03(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మోటర్ మెకానిక్ వాసం నారాయణ బుధవారం నాడు అనారోగ్యంతో మరణించారు. నారాయణ కు ఇద్దరు కూతుర్లు జన్మించిన తర్వాత కొద్ది కాలానికి భార్య మరణించింది. వికలాంగులైన నారాయణ తను నేర్చుకున్న మృతి ధర్మమైన మోటర్ మెకానిక్ పనిచేస్తూ తన ఇద్దరు కూతుళ్లతో కలిసి జీవిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నారాయణ ఆకాల మరణం



పట్ల స్థానికుల మనసులను కలిచివేసింది. మా కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం కనిపించడంతో పట్టణ ప్రజలు మానవ దృక్పథంతో ముందుకు వచ్చారు. గ్రామస్తులు ఒక్కటై వారు 36,021 రూపాయలను సేకరించారు. ఈ సేకరించిన డబ్బులను గురువారం నాడు ఆ కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొడ్డుపల్లి వెంకన్న, బోడ బాబురావు, పసుల శ్రీను, కౌకట్ల మధు, కూసంపల్లి సోమయ్య, కోడూరు రాములు, గుర్రం మోహన్ రెడ్డి, చుక్క యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాసుకుంటలో ఘనంగా
# మొహర్రం పండుగ వేడుకలు

**డొప్ప బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు నీల పద్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యకమాలు**

**భువనగిరి, జూలై 03(వార్త వేదిక సూర్య):** త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలను భువనగిరి పట్టణం మాసుకుంటలో డొప్ప బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు నీల పద్మ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పీర్లను కాలనీలోని ఊరేగించగా కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని పూజించారు. ఈ సందర్భంగా డొప్ప బాలకృష్ణ మాట్లాడుతూ... త్యాగానికి ధైర్యానికి అణిచివేతలకు వ్యతిరేకంగా ఉన్నత విలువలను చాటి చెప్పేదే మొహర్రం పండుగ అని హిందూ



ముస్లింలు కలిసి జరుపుకునే మొహర్రం పండుగ ఎంతో విశిష్టత కలిగినదని అన్నారు. ముస్లింల పండుగ అనే కాకుండా మతసామరస్యాన్ని ప్రతిబింబించే వేడుకగా నిలుస్తుందని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవ రుప్పల కరుణాకర్, శ్యామల బాలకిషన్, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని కలిసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 03(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన గూడూరు రామచంద్ర రావుని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కీలక బీజేపీ నాయకులతో కలిసి



రామచంద్ర రావు గారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్దన్, నర్సిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, ఎన్. శంకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**